


# విధి విపరీతం

భమిడి వెంకటేశ్వర్లు

రాఘవరావు సిటీబస్‌కోసం బస్టాపులో నిలబడ్డాడు. సాపుగంటనుంచీ కావలసిన బస్సు ఒక్కటే రాలేదు. వచ్చిన ఒకటీ ఆరా ఆగకుండానే పోతున్నాయి. ఈ సిటీబస్సుల కోసం ఎదురు చూడటం పెద్ద నేరమేమో! మరోసారి అనిపించింది అతనికి.

అటుదింటికి బయలుదేరే 'రాజోలు'

చావను. డాక్టరొచ్చి ఏమీ చేయలేకపోయినా పదో పాతికో నొల్లుకుపోతాడు..." అని

బస్టాపులో రాఘవరావు ప్రక్కన నిలబడ్డాయనతో ఓ స్కూటరువాలా మాట్లాడుతున్నాడు.

అతను నార్కెట్‌పలి వెళ్ళి, తమ్ముడ్ని మరునాడు యింటర్వ్యూకు తీసుకు వచ్చేందుకు వెడుతున్నాడని తెలుసుకున్నాడు.

విలా పోగలదు? వింత స్పీము పడుతుందో? బస్సు దొరుకుతుందా?

రాఘవరావు ఊహించినట్టుగానే స్కూటరు వెనక్కు తిరిగి రామకృష్ణా థియేటరు రోడ్డుపై పోతోంది

"ఇతను 'డిపో' దగ్గర దింపుతే బావున్ను. లేకపోతే కోటీ నుంచి 'డిపో'దాకా నడవాలి. మరింత ఆలస్యమవుతుంది.

గోపాలం రాఘవయ్యగారి రెండో కొడుకు మరోలా అర్థం చేసుకొని, గోపాలం తండ్రి 'పోయినట్టుగానే' టెలిగ్రాము యిచ్చేసాడు

అలా యిచ్చేందుకు గోపాలం వుద్దేశం ఒక్కటే — "తండ్రి ఏ స్ట్రీములోనైనా పోవచ్చు, డాక్టరు కూడా చెప్పేశాడు. టెలిగ్రాం యిచ్చి, చేరి, అన్నయ్య వాళ్ళు వచ్చేందుకు వ్యవధి వుండాలి. అన్నయ్య

నాలుగు-పది అయింది. సిటీ ప్రమీద, బస్ డిపో చేరాలంటే కనీసం అరగంటయినా పడుతుంది. ఆటోలు కూడా ఎక్కడా కనపడ లేదు. ఎలా వెళ్ళాలి? ఆలోచనలో పడ్డాడు రాఘవరావు.

రాఘవరావు తాతగారు, రాఘవయ్యగారు పోయారని ఒల్చిగాం వస్తే అతను వెడుతు న్నాడు. ఆయన వయస్సు ఎనభై ఎనిమిదేళ్ళు: వార్ధక్యం కారణంగా, అప్పుడప్పుడు ఏదో నలతగానే వుంటోంది. ఆయన్ని యిప్పటికి నాలుగుసార్లు అయినా బయటి నుంచి లోపలకు తెచ్చి వుంటారు, చనిపోయాడన్న కారణంగా!

ఆ రోజు రాఘవయ్యగారి ఆరోగ్యపరిస్థితి హఠాత్తుగా క్షీణించింది. ఉదయం డాక్టరు చలపతిరావు కొడుకు, డాక్టరు సుబ్బారావు వచ్చి పరీక్షచేసి ఏదో ఇంజక్షనుచేసి మందులు రాసిచ్చాడు. వెంటనే మందులు తేవటం, వేయటం జరిగింది.

డాక్టరు చలపతిరావు ఆ వూళ్ళో మకుటంలేని డాక్టరు. నలభై యేళ్ళుగా ఆ వూళ్ళో ప్రాక్టీసు చేసే ఆయన, రాఘవయ్య గారి ప్రియ శిష్యుడు. గత పదేళ్ళుగా వైద్యం చేయడం తగ్గించుకున్నాడాయన. కొడుకే ప్రాక్టీసు చేస్తున్నాడు. మొహమాటస్థులకు, సీరియస్ కేసులు అనిపిస్తేనే చలపతిరావు గారు వెడతారు.

రాఘవయ్యగారు మామూలుగానే లేచారు వుదయం. కాఫీ, టిఫిను తీసుకొని, పేపరు చదివారు. మరో పది నిముషాల తర్వాతే గుండెల్లో నొప్పి రావటం, మంచంపై వాలి పోవటం, వెంటనే డాక్టరుకోసం వెళ్ళడం జరిగిపోయాయి.

ఎప్పటికప్పుడు కొడుకులతో చెపుతూనే వుంటారు రాఘవయ్యగారు— "నా కోసం అనవసరంగా డాక్టర్ని పిలవద్దు. నే వచ్చేదే

... రాఘవరావు అడిగాడు.

"వార్కాట్‌పల్లి" అన్నాడు స్కూటరు వాలా.

"ఇఫ్ యు డోంట్ మైండ్, నాకు కొరీవాకా లిఫ్టు యిస్తారా? బస్సులేసి రావటం లేదు... ఆటోలు కూడా లేవు... టైమయిపోతోంది" అర్థించేడు రాఘవరావు.

"సరే" అన్నాడు స్కూటరు వాలా.

యూసఫ్‌టాంక్ పాలిటెక్నిక్ దగ్గర, స్కూటర్లో పెట్రోలుపోయించి స్కూటరు వాలా వందరూపాయల నోటు యిచ్చాడు. శెల్ చిల్లర లేదన్నాడు. చిల్లర మార్చేందుకు ఆలస్యం అవుతుందని, రాఘవరావు జేబు లోంచి ఇరవై రూపాయల నోటు యిచ్చాడు.

స్కూటర్ ముందుకు కదిలింది.

అబిడ్సు సాగర్ టాకీసు దగ్గర యేదో యాక్సిడెంటు జరగటంతో ట్రాఫిక్ నిలిచి పోయింది. రాఘవరావు మెదడులో ఏవో ఆలోచనలు, భయం, నిరాశ ఆవరించాయి. ఈ ట్రాఫిక్ తప్పించుకొంటూ స్కూటరు

అతను మళ్ళీ వాచి చూశాడు— అయిదుకు అయిదు నిముషాలు తక్కువ వుంది. రాఘవ రావు అభ్యర్థనపై స్కూటరుపై డిపోకు చేరుకున్నారు వారిద్దరు.

ఏమరుగా రాజోలు బస్సు కనబడింది. గట్టిగా వూపిరి పీల్చాడు రాఘవరావు. బుకింగ్ కౌంటరు వైపు టికెట్ కోసం పరిగెత్తాడు. టికెట్ తీసుకొని, బస్సులో కూర్చొనేసరికి ఆయాసంతోపాటు, వళ్ళంతా చెమటలు పట్టి వుంది. మరో అయిదు నిముషాలకి బస్సు బయలుదేరింది. మనసులోనే స్కూటరువాలాని అభినందించాడు

బస్సులో కూర్చోగానే, రాఘవరావు ఆలోచనల్ని తాతగారి వైపు మళ్ళాయి.

రాఘవయ్యగారిని అపస్మారక స్థితిలో పరీక్ష చేసిన తరువాత డాక్టరు సుబ్బారావు "చూడు గోపాలం, ఈ యింజక్షన్ పని చేస్తే సరి. లేకపోతే మరి అంతే! ఇది పని చేయడానికి కనీసం ఏడెనిమిది గంటలు పట్టచ్చు. ఏందుకైనా మంచిది, మీ అన్నయ్యకు ఒల్చిగాం [illegible]యిచ్చేయ్!" అన్నాడు.

వచ్చేవరకు కర్మ చేసేందుకు వీలులేదు" అని.

గోపాలం అందరికీ టెలిగ్రాములు యిచ్చేసాడు.

రాత్రి రెండు గంటల ప్రాంతంలోనే రాఘవయ్యగారు మరణించడం జరిగింది.

అంతకుముందే, కర్మకాండకు ఏర్పాట్లు జరిపించేందుకు మనుషులు వెళ్ళారు. గోపాలం తను చేసిన పని బాగానేవుందని లోలోపలే సంతోషించాడు


రాఘవయ్యగార్కి చిన్నప్పుడే జాతకం చూపించబడి వుంది ఆయన జాతకం వ్రాసినవారు మహా పండితుడు, అప్పట్లో ప్రముఖ జ్యోతిష శాస్త్రవేత్త. ఆయన చక్రంవేసి, జాతకం వ్రాస్తే జరిగి తీరవల సిందే! ఆయన లెక్కప్రకారం, రాఘవయ్య గారి ఆయుర్దాయం ఎనభై ఎనిమిదేళ్ళ మూడు నెలల రెండు రోజులు కాని ఆ లెక్క ప్రకారం రాఘవయ్యగార్కి మరో మూడు నెలల రెండు రోజుల శేషం వుంది. ఇలా ఎందుకు జరిగింది? అని అక్కడి వాళ్ళు అందరూ అనుకొంటున్నారు.

రాఘవయ్యగారికి అంత వయస్సు వచ్చినా ఒక్క పెంటుకా తెల్లపడలేదు. ఎనభై యేళ్ళు వచ్చేవరకు ఆయన రోడ్డుమీద కెళ్ళేవారు. ఆ తరువాత యింట్లోంచి బయటకెళ్ళే ఓపికలేక, మాపు పరిగా ఆనక, అరుగుమీద పడకకుర్చీలోనే కాలక్షేపం చేసేవారు. ఆయనంటే ఆ వూళ్ళో అందరికీ భయమే! కారణం గొంతులో స్వరం తగ్గక పోవడమే!

రాజోలు బస్సు, ప్రయాణీకుల కోసం, హైద్రాబాదు దాటిన ముప్పైమైళ్ళ తరువాత కాఫీలకోసం ఆగింది.

రాఘవరావు నాలుగు నెలల క్రితమే తాతగారిని చూసేందుకు వెళ్ళాడు. అప్పటి సంఘటనలు కళ్ళముందు నిలిచాయి.

ఆ రోజు రాఘవయ్యగారిని మరోసారి



క్రింద పడుకోబెట్టేరు - అంతకు గంటముందు వరకు ఆయన అందరితో నవ్వుతూ మాట్లాడేరు. పిల్లలకు యెప్పుడు చెప్పే అప్పగింతలు కూడ చెప్పేరు. చివరికి ఆ యింటి పురోహితుణ్ణి కూడ పిలిచి యిలా అన్నారు —

"ఒరేయ్, జగన్నాథం! మా వాళ్ళచేత నా కోసం యీ శరీరాన్ని కాల్చేందుకు, ఆ తరవాత అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టించకు. ఏదో మామూలుగా జరిపించు. ఇది మటుకి మనస్సులో పెట్టుకో" అని.

రాఘవయ్యగారు అయిదేళ్ళక్రితమే, తన తరువాత తన పిల్లల మంచి చెడ్డలు, జాగ్రత్తల కోసం అన్ని విషయాలు ఓ పుస్తకంలో రాసి వుంచారు. ఆ పుస్తకం యెప్పుడూ ఆయన తలగడక్రిందే వుంటుంది. ఆ వేళ కూడా మామూలుగానే ఆయన పుస్తకం తీసి చదువుకున్నారు.

ఆయనలోని జాగ్రత్త, ముందుచూపు యింత మందికి వుంటుంది? చిన్నప్పట్నుంచి డైరీలు రాసేవారు. రాసేందుకు ఓపిక లేక పోయినా మనవలచేత చెప్పి డైరీలో రాయించేవారాయన! ఆయనకు ఏ బాధ్యతలూ లేవు. అప్పులు లేవు. పిల్లలు, మనవలు, మనవరాళ్ళు, అల్లుళ్ళూ, కోడళ్ళూ, భార్య ఆయన ఆస్తిపాస్తులు. ఇక యిల్లు స్థిరాస్తి. ఆయన ఏ వేళప్పుడు కళ్ళుమూసినా అదృష్టవంతుడే! ఆయన కొడుకులు యీ వయస్సులో కూడా, యీ రోజుల్లో ఆయన మాటకు ఎదురు తిరగలేరు?

మరి యీనాటి కొడుకులు?! పెళ్ళయి, భార్యలురాగానే, ఆమె పైట చాటునే నడిచే వాళ్ళు. తల్లిదండ్రులు అవసరంలేదు వారికి. నిన్న మొన్న వచ్చిన భార్యకు యిచ్చిన గౌరవం కన్నవాళ్ళకు యివ్వరేమో! అనిపించక మానదు.

రాఘవరావు ఆ రోజు తాతగారిని చూసి యిలా పలకరించాడు —

"తాతగారూ బాగున్నారా?" అని.

"ననుటా రాఘవా! ఏదో తాత మీద అభిమానంతో, నీ తమ్ముడు పెళ్ళాన్ని చూసేందుకు వచ్చి, యిక్కడకు రాకపోయినా నువ్వుమాత్రం వస్తున్నావు చాలా సంతోషం. ఆరోగ్యం అంటే... యిదే ఆరోగ్యం... ఇదే స్వర్గం... ఈ నేళో రేపోగాని... యిక నిన్ను చూస్తానా?... అయినా నా కోసం బాధ

# విధి విపరీతం

పడకండి..." అంటూ ఏదో చెప్పబోయారు రాఘవయ్యగారు.

ఆ సంభాషణని అలా వదిలిపెస్తే, యింత వరకూ నడుస్తుందో ఆయనకే తెలియదు. అందుకే రాఘవరావు ఆయన్ని పలకరించి లోపలికెళ్ళిపోయాడు.

తన పిల్లలకు తన దహనకాండలకు యిటువంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు వీలుగా, రాఘవయ్యగారు పర్సులో యిప్పుడూ డబ్బు సిద్ధంగా ఉంచుకొంటారు. ఆ విషయం ఆయన కొడుకులకు యిదివరకే తెలుసు.

జాతకం, జ్యోతిషం మీద ఆయనకుబాగా నమ్మకం వుంది. తనంత తానుగా డాక్టరుని పిలవమని యిప్పుడూ చెప్పలేదు. ఆయన పరిస్థితి చూసి, గోపాలం డాక్టర్ని తీసుకొచ్చేవాడు డాక్టరుతో యిలా అనేవారు రాఘవయ్యగారు —

"డాక్టర్ మీరు నమ్మినా నమ్మక పోయినా మీ వృత్తికీ, జాతకానికి పొత్తు కుదరదు. మనిషికి ఆయుర్దాయం వున్నంత వరకూ ఏ రోగం వచ్చినా, ఏమీకాదు. అది కాస్తా పోయే సమయంలో మీరు యెంత విశ్వ ప్రయత్నం చేసినా, అమెరికా పంపించినా లాభం వుండదు. ఆ మనిషి అలా చావ వలసిందే ఇది నా చాలెంజి" అంటారాయన.

రాఘవయ్యగారికి ఆ వూరంటే ప్రాణం. అమెరికాలో ఉండని సౌకర్యాలు కూడ, ఆ వూళ్ళోనే వుంటాయంటారు అయితే పదేళ్ళనుంచి, ఆ వూరు రాజకీయాలతో కుళ్ళిపోయి కంపుకొడుతున్నందుకు బాధ పడుతున్నారు.

చివరిసారిగా, తన వూరిని ఆ వూరి ప్రజల్ని పలకరించి, వారి అభిమానాన్నికూడ పొంది తృప్తి పడ్డారు

వేగంగా పోతున్న రాజోలు బస్సు, రాఘవరావు ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ భయంకరమైన శబ్దంతో, నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ ఆగిపోయింది.

రోడ్డుకు అడ్డంగా నడుస్తున్న పసువుల్ని తప్పించేందుకు బస్సుని ప్రక్కకు కోసాడు డ్రైవరు సరిగ్గా అదే సమయంలో వో స్కూటరు కూడా వేగంగా వస్తూ అదే పద్ధతిలో స్కూటర్ని పక్కకు కోసేడు స్కూటరు నడుపుతున్న వ్యక్తి.

పండు వెన్నెల్లో, హెడ్‌లైట్లు వెలుగులో డ్రైవరు, స్కూటరు నడిపేవ్యక్తి వేగాన్ని ఆపలేకపోయారు. ఫలితంగా స్కూటరు బస్సు చక్రాలక్రిందికి వెళ్ళిపోయి, స్కూటరు మీదున్న యిద్దరు వ్యక్తులు ప్రక్కకు విసిరి వేయబడ్డారు.

టైము యెనిమిదిన్నర అవుతోంది.

బస్సులోంచి ఒక్కొక్కరే క్రిందికిదిగారు. రాఘవరావు కూడా క్రిందకు దిగాడు. ఎదురుగా పడివున్న వ్యక్తుల్ని రక్తపు మడుగులో చూసి అదిరిపడ్డాడు.

అతనే! సరిగ్గా నాలుగు గంటల క్రితం తనకు లిఫ్టు యిచ్చిన స్కూటరువాలా! వెనుక వున్నది బహుశా అతని తమ్ముడై వుంటాడు. అతనికోసమే నార్కాట్‌పల్లి వెళ్తున్నట్టు చెప్పాడు. కేవలం అరగంట మాత్రమే పరిచయం వున్న ఆ వక్తి యిలా చనిపోవడం, చాలా దారుణం! — రాఘవరావు ఏమాత్రం ఆలోచించలేక పోయాడు.

మరో అరగంటలో వెనుక వచ్చినబస్సులో దూర ప్రయాణీకుల్ని పంపే యేర్పాట్లు జరుపబడ్డాయి.

రాఘవరావు యెక్కిన బస్సు కదిలింది.

తాను తాతగారిని చూసేందుకు చివరిసారిగా వెళుతుండడం, తనకి లిఫ్టుయిచ్చిన

## ఎవరి రక్తం వారికే!

కొన్ని పెద్ద ఆపరేషన్లు చేసేటప్పుడు రక్తం యెక్కువగా నష్టపోవడం వలన వేరే రక్తం యెక్కించవలసిన అవసరం ఏర్పడుతుంది. ముఖ్యంగా గుండె ఆపరేషన్లలో యిది చాలా అవసరం. అయితే యితరుల రక్తం యెక్కించడం వలన కొన్ని క్రొత్త వ్యాధులు రావడానికి అవకాశం యేర్పడుతుంది. అందువలన పశ్చిమ జర్మనీలోని డాక్టర్లు ఒక క్రొత్త విధానాన్ని చేపట్టారు. ఆపరేషన్ చేయడానికి తగినంత వ్యవధి వున్నట్లయితే, రోగి శరీరంలోని రక్తాన్ని తీసి భద్ర పరుస్తారు. ఆ తరువాత ఆపరేషన్ సమయంలో ఆ రక్తాన్ని మరల రోగి శరీరంలోకి యెక్కిస్తారు. ఆపరేషన్ను కొన్నినెలల ముందుగా నిర్ణయించినట్లయితే యిది సాధ్యమౌతుంది.

# విధి విపరీతం

వ్యక్తి తన బస్సుకిందే చనిపోవడం...! ఏమిటిదంతా ?

భారంగా తెల్లారింది. రాఘవరావు బస్సు దిగాడు

తాను వెళ్ళవలసినవాళ్ళ వీధికొచ్చిచూస్తే, ఆ వీధి చివర జరిగేవన్నీ కనపడుతాయి. కాని అందుకు భిన్నంగా రాఘవరావు చూశాడు. టైము పదవుతోంది. ఇంత త్వరలోనే అన్నీ జరిపేసేరా? తనకు కనీసం తాతగారిని చూసే అదృష్టం కూడా లేకపోయింది. ఎంత కష్టపడి వచ్చాడు?

రాఘవరావు తాతగారింటిదగ్గర ఏ సంచారం, ఏర్పాట్లు చూడలేకపోయాడు. కనీసం ఆ వీధిలోవున్న అరడజను యిళ్ళ వాళ్ళు కూడా బయట కనబడలేదు. ఆశ్చర్యంగా వుందే? కనీసం ఆ యింటికి పలకరించేవాళ్ళు, పరామర్శించే వాళ్ళు వెళటం లేదా?

"ఇంత తొందరగానే శవాన్ని తీసుకు పోయారా ?"

"టెలిగ్రాం సమయానికి అంది, రాఘవ రావు తండ్రి బయలుదేరితే, ఇలు చేరేసరికి తొమ్మిదవుతుంది. కాని ఎవరూ రాలేదు. బహుశా టెలిగ్రాం అందలేదేమో! బయలు దేరలేదో? ఓ మూల ఆకాశంలో మబ్బులు, రాత్రి నుంచి సన్నగా తుప్పర పడుతోంది. వర్షం పడితే దహనం కష్టమవుతుంది. పైగా..." మరేదో అనుమానంతో అందరూ గోపాలాన్నే కర్మ చేయమన్నారు.

శవాన్ని బయట కూర్చోపెట్టారు. కార్యక్రమం, ఏర్పాట్లు ఏవో చేస్తున్నారు. బంధువులు, కూతుళ్ళు మొదలైన వారి కళ్ళల్లోంచి నీళ్ళు వస్తున్నాయి. కొంద రుబికే వచ్చే ఏడుపుని ఆపుకొంటున్నారు. రాఘవయ్యగారు మాత్రం ప్రశాంతంగా కళ్ళు మూసుకొని గోడకు జారబడి కూర్చున్నారు. ఆయన్ని ఆ విధంగా చూడలేనివారు ప్రక్కకు తప్పుకొంటున్నారు.

శవానికి స్నానం చేయిస్తున్నారు. మరో రెండు నిముషాల తర్వాత శవం కాలు కొద్దిగా కదిలింది. చేతిలో వుబికిన నరాలు చలిస్తున్నట్టుగా దగ్గర కూర్చున్నవారు గమనించారు. అమాంతంగా కూర్చున్న శవం నేల మీద వొరిగింది. శవం కాళ్ళు కొట్టుకొంటున్నట్లు, గుండెలు ఎగిరెగిరి పడుతున్నట్లు అందరూ చూసి ఆశ్చర్యపోతూ, భయపడ్డారు ఎవరో డాక్టరు కోసం కబురు పంపారు అయిదు నిముషాల్లో డాక్టరు చలపతిరావు వచ్చి పరీక్ష చేశాడు. ఈసారి డాక్టరు సుబ్బారావు బదులు, తండ్రి వచ్చాడు.

రాఘవయ్యగారి గుండె, నాడి, మామూలుగా పని చేస్తున్నాయి డాక్టరు చలపతి రావుకి చాలా ఆశ్చర్యం వేసింది మామూలుగా ఇలా చనిపోయిన వాళ్ళు తిరిగి బ్రతకటం అనేది ఎక్కడో జరుగుతుంటాయి.

## సైకిళ్ళకు ప్రత్యేకరోడ్డు

సైకిళ్ళపై ప్రయాణం చేసేవారికి వారికి రోడ్డు ప్రమాదాల నుండి, కార్ల పొగలనుండి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రహదార్లను పశ్చిమ జర్మనీలో నిర్మించనున్నారు సైకిలు వాడకం వలన చమురు వాడకం తగ్గటమేకాక ఆరోగ్యం కూడా అభివృద్ధి చెందగలదు అందువలన సైకిలు ప్రయాణాలను ప్రోత్సహించడానికి యీ నూతన పథకాలను చేపడుతున్నారు ఈ పథకం క్రింద పశ్చిమ జర్మనీలో పదకొండు వేల కిలోమీటర్ల పొడవుగల రోడ్లను నిర్మిస్తారు. ఈ రోడ్డు వెడల్పు రెండు మీటర్లు వుంటుంది. దీనికోసం సుమారు 30 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని భావిస్తున్నారు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం సుమారునాలుగు కోట్ల సైకిళ్ళున్నాయి.

అదేనా పత్రికల్లో చదవటమే! తన నలభై ఏళ్ల అనుభవంలో, చలపతిరావు యిటువంటి కేసు చూడలేదు.

అయిదు నిముషాల తర్వాత రాఘవయ్య గారు దృష్టి సారించి, అక్కడున్న అందర్నీ పరికించి చూసారు.

ఎదురుగా డాక్టరు చలపతిరావుని చూసారు రాఘవయ్యగారు.

"ఏమిట్రోయ్ చలపతీ! యిలా వచ్చేవేమిటి ?" అంటూ ఆశ్చర్యపోయారు రాఘవయ్యగారు.

అందరూ కలిసి రాఘవయ్యగారిని లోపలికి తీసికెళ్ళారు

ఎదురుగా వున్న గోపాలాన్ని చూసి ఆయన "ఏరా వెధవా! యీ ...సలాడు చచ్చాడు, పీడ విరగడైందని అప్పుడే యింట్లోంచి పంపేస్తున్నావా ? పిదాడు గాలేదనే ... మళ్ళీ బ్రతికేనురా ?. అవునూ ... యింతకీ యీవాళ ఇడ్లీలవాడు రాలేదా ?" అని మాట్లాడుతుంటే అందరూ ఆశ్చర్యంతో ఒకరి ముఖంకేసి ఒకరు చూసుకొన్నారు

రాఘవయ్యగారికి పొద్దున్నే యిడ్లీ తినే అలవాటుంది. వెంకయ్య ప్రతీ యింటికి యిడ్లీలు యిచ్చి పోతుంటాడు.

రాఘవయ్యగారి ఆయుర్దాయంలో మిగిలిన జీవితాన్ని జీవించమని యమ ధర్మరాజుకు జ్ఞాపకం రాగా, వెంటనే యీ విధంగా బ్రతికించాడు అనుకోవాలా ?

ఆ తర్వాత డాక్టరు సుబ్బారావు వచ్చేడు. "ఏం మాస్టారూ! నేను చెప్పలేదా! మీకేం ఫరవాలేదని ? కాని నన్ను తిట్టేరు డిగ్రీ వచ్చినా, వైద్యం చేయలేను, పనికిరానివని అన్నారు మరి యిప్పుడేమయింది!" అన్నాడు సుబ్బారావు.

"సరేలే! మీ నాన్న వచ్చేడు కాబట్టి, బతికాను. నువ్వయితే యీ పాటికి యీ శవం స్మశానంలో కాలుతూండేది."

ఏది యేమైనా రాఘవయ్యగారు మళ్ళీ బ్రతికారు.

పదిగంటలకి రాఘవరావు, మరో అరగంట తర్వాత అతని తల్లిదండ్రులు వచ్చి జరిగింది తెలుసుకొన్నారు

ఆ వూరి మూడు వందల సంవత్సరాల చరిత్రలో రాఘవయ్యగారి విషయం సంచలనం కలిగించింది ఆ గొప్పతనం డాక్టరు చలపతి రావుకు, రాఘవయ్యగారికి దక్కింది.

రాఘవరావు తనకు జరిగిన అనుభవం, సంఘటన వివరించాడు.

బహుశా ప్రమాదంలో మరణించిన వారి ప్రాణాలు తెచ్చి, రాఘవయ్యగారిలో వేసి మరో మూడు నెలలు బ్రతకమని తాకీదులు వచ్చి వుంటాయి.

పెట్రోలు కోసం యిచ్చిన యిరవై రూపాయలు రాఘవరావుకు ఎవరివ్వాలి? అతనికోసం ఓ నిట్టూర్పు విడిచాడు.

తర్వాత తాతగారే మనవడికి బహుమా యిచ్చి వుంటారని అనుకొందాం!